ప్రజాశక్తి
శుక్రవారం 2 ఫిబ్రవరి 2024 | 5 | అనంతపురం





సమావేశంలో పాల్గొన్న అధికారులు (మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి)


ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

పకడ్బందీగా పరీక్షలను నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం చేయాలని, పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ మార్చి-2024పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. ఈనెల 2వ తేదీన శుక్రవారం ఎథిక్స్ పరీక్షలను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించాలన్నారు. 3వ తేదీన ఎన్విరాన్మెంటల్ స్టడీ ఎగ్జామినేషన్‌ని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించాలన్నారు. ప్రాక్టికల్ ఎగ్జామినేషన్స్ షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు (ఒకేషనల్) నిర్వహించాలని, ఫిబ్రవరి 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు (జనరల్) ప్రాక్టికల్స్ నిర్వహించాలన్నారు. ప్రాక్టికల్స్‌ను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలన్నారు. థియరీ ఎగ్జామినేషన్‌ను మార్చి 1వ తేదీ నుంచి మార్చి 20వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులూ కల్పించాలని సూచించారు. విద్యార్థుల కోసం కేంద్రాల వద్దకు ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ పరీక్షల కన్వీనర్, డివిఈవో ఎం.వెంకటరమణ నాయక్, డిఇఒ నాగరాజు, జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్లు డి.శంకరయ్య, ఎన్ఎండి షఫీ, డి.జగన్నాథ్, పోస్టల్ శాఖ పిఆర్ఐ పి.ప్రమోద్ కుమార్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డీఈఈ నాగేంద్ర, ఏపీఎస్ఆర్టీసీ డిఎం నాగభూపాల్, మెడికల్ అండ్ హెల్త్ డిఎన్ఒ సుజాత, లేబర్ డిసిఒ లక్ష్మీ నరసయ్య, ఎస్‌డిపిఒ ప్రసాద్ రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు.

ఓటు బడ్జెట్..!





- ఉమ్మడి జిల్లాకు మరోసారి నిరాశే
- కేంద్రీయ విశ్వవిద్యాలయానికి నిధులు నిల్
- కార్పొరేట్లకే అనుకూలం అంటూ విమర్శలు

ఉమ్మడి జిల్లాకు నిధులు కేటాయించకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరోసారి మోసం చేసింది. ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్‌లో సైతం ఎలాంటి కేటాయింపులూ చేయలేదు. గతంలో పూర్తి స్థాయిలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ల్లోనే ఎలాంటి కేటాయింపులూ చేయని కేంద్రం ఓటుఆన్ బడ్జెట్‌లో కూడా అదే తీరును కొనసాగిస్తూ మరోసారి మొండిచేయి చూపింది. బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రతిసారీ కరువు జిల్లాకు కేంద్రం ఏదోసాయం చేస్తుందని ఆశ పెట్టుకోవడం, తీరా చూస్తే ఎలాంటి కేటాయింపులూ లేకుండా ఉసూరుమనిపించడం పరిపాటిగా మారుతోంది. గురువారం నాడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఓటు బడ్జెట్‌లో ఉమ్మడి జిల్లాకు నిధుల కేటాయింపులు ఆశించినంత జరగకపోవడంపై జిల్లావాసులు తీవ్ర నిరాశను వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన ఓటుఆన్ అకౌంట్ బడ్జెట్ 'ఓటు' బడ్జెట్‌లాగానే ఉందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కార్పొరేట్లకు లాభం చేకూర్చే విధంగా ఈ బడ్జెట్ ఉన్నట్టు వామపక్షాలు విమర్శిస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వరకు చూసుకున్నా పెద్దగా నిధుల కేటాయింపులేవీ కనిపించలేదు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ల్లేవు.. చివరాఖరుకు కేంద్రీయ విశ్వవిద్యాలయంకు గతేడాది నిధులతోనే సరిపెట్టేలాగా కనిపిస్తోంది. 2024-25కు ఒక్క రూపాయికీ కేటాయించలేదు. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రైల్వేకీ ఏ మేరకు నిధులు కేటాయించారన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదు. పింక్‌బుక్ గుంతకల్లు డివిజన్‌కు వస్తేగాని నిధుల కేటాయింపులో ఏ మేరకు ప్రాధాన్యత లభించిందన్నది తెలియదు. గతంలో పూర్తి స్థాయిలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనే ఎలాంటి కేటాయింపులూ చేయని కేంద్రం ఓటు ఆన్ బడ్జెట్‌లో కూడా మరోసారి మొండి చేయి చూపి జిల్లా ప్రజలను మోసం చేసింది.

కేంద్రీయ విశ్వవిద్యాలయానికి నిధులు నిల్

అనంతపురం జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులు కేటాయించే వాటిల్లో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉంది. విభజన హామీల్లో భాగంగానే దీన్ని జిల్లాకు కేటాయించారు. ఇది ప్రారంభమై ఐదు సంవత్సరాలు దాటుతున్నా ఇప్పటికీ సొంత భవనం లేదు. అద్దె భవనాల్లో అరకొర వసతుల నడుమే విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేస్తామన్న ప్రకటనలు ప్రభుత్వం వైపు నుంచి వస్తున్నా ఆచరణలో అమలు జరగలేదు. ఇప్పుడు జంతలూరు వద్ద నిర్మాణాలు ప్రారంభమైనప్పటికీ ఒకటి, రెండు భవనాల నిర్మాణాలు మాత్రమే జరుగుతున్నాయి. వీటికి నిధులు కూడా నామమాత్రంగానే కేటాయించారు. 2022-23 సంవత్సరంలో రూ.12.82 కోట్లు కేటాయించారు. 2023-24 బడ్జెట్‌లో రూ.47.40 కోట్లు కేటాయించారు. అయితే దాన్ని రూ.112.08 కోట్లకు సవరించారు. 2024-25కు మాత్రం ఒక్కరూపాయి నిధులు కూడా బడ్జెట్‌లో కేటాయించలేదు.

వెనుకబడిన ప్రాంతాలకు నిధుల్లేనట్టే ?

విభజన హామీల్లో వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కేటాయిస్తామన్న హామీని కేంద్రం మరోసారి అటకెక్కించింది. ఇందులో పాత అనంతపురం జిల్లా కూడా ఉంది. 2014 తరువాత మూడు సంవత్సరాల పాటు ఏడాదికి రూ.50 కోట్ల చొప్పున కేటాయించి ఎత్తేశారు. ఓటు ఆన్ బడ్జెట్‌లోనూ దీని ప్రస్తావ లేకపోవడం అందరినీ అసంతృప్తికి గురిచేస్తోంది.

కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్



ఓటు ఆన్ బడ్జెట్ సైతం కార్పొరేట్లకు అనుకూలమైనదిగానే ఉంది. ఎన్నికల సమయంలోనూ సామాన్యులు, మధ్యతరగతికి మేలు చేసే చర్యలేవి ఈ బడ్జెట్‌లో కనిపించలేదు. సామాన్యులపై భారాలు మోపి పెద్దలకు రాయితీలిచ్చే విధంగా ఉంది. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రస్తావ లేకపోవడం, అనంతపురం జిల్లాలోని కేంద్రీయ విశ్వవిద్యాలయానికి ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకపోవడం శోచనీయం. రాయలసీమ డిక్లరేషన్ అని నిత్యం మాటలు వల్లించే బిజెపి నాయకుల మాటలు ఆచరణలో ఎక్కడా కనిపించడం లేదు.

వి.రాంభూపాల్ సిపిఎం జిల్లా కార్యదర్శి.

విభజన హామీల ఊసేలేదు



విభజన హామీల ఊసే ఈ బడ్జెట్‌లో ఎక్కడా లేదు. ప్రత్యేక హోదా ప్రస్తావనలేదు. పోలవరం అంశం లేదు. వెనుకబడిన ప్రాంతాలకు నిధుల కేటాయింపుల్లేవు. ఈ రాష్ట్రానికి బిజెపి తీరని అన్యాయం చేసింది. ఎన్నికల సమయంలోనైనా ఓటుఆన్ అకౌంట్ బడ్జెట్‌లోనైనా ఈ అంశాలను ప్రస్తావిస్తుందనుకుంటే అవేవి లేకుండానే కార్పొరేట్లకు మేలు చేసే బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రాన్ని రాష్ట్ర వైసిపి ప్రభుత్వం నిలదీయాలి. ఏపీకి రావాల్సిన నిధులపై ప్రశ్నించాలి.

జాఫర్, సిపిఐ జిల్లా కార్యదర్శి.

రాయదుర్గం టిడిపి అభ్యర్థి నేనే : కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం



కాలవ శ్రీనివాసులు

2024 అసెంబ్లీ ఎన్నికల్లో రాయదుర్గం నుంచి టిడిపి తరపున పోటీ చేసేది నేనేనని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తెలిపారు. డి.హీరేహాల్ మండలంలోని సిద్దాపురం తండా గ్రామానికి చెందిన పది కుటుంబాలు గురువారం వైసిపిని వీడి టిడిపి మండల కన్వీనర్ హనుమంత్‌రెడ్డి సారథ్యంలో పట్టణంలోని కాలవ నివాసంలో టిడిపిలో చేరారు. వీరికి కాలవ పసుపు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కాలవ మాట్లాడుతూ అనంతపురం పార్లమెంట్ స్థానానికి టిడిపి తరపున పోటీ చేస్తున్నట్లు వస్తున్న వార్తలు నిరాధారం అన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకే టిడిపి తరపున పోటీ చేస్తున్నట్లు తెలిపారు. రాయదుర్గం అభివృద్ధికై రాబోయే ఎన్నికల్లో తనను గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని కాలవ పిలుపునిచ్చారు.



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

ఉపాధ్యాయులపై వ్యతిరేక వైఖరి సరికాదు

ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలు అనుసరించడం సరికాదని ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాయల్ వెంకటేష్, ఎస్.సిరాజుద్దీన్ అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వాన్ని కదలించేందుకు ఉపాధ్యాయ సంఘాలన్ని ఏకతాటిపై వచ్చి ఉద్యమించాలన్నారు. ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ దశాబ్దాల క్రితం ఏర్పడిన మున్సిపల్ పాఠశాలలో మున్సిపల్ విద్యా వ్యవస్థ విద్యా శాఖలో విలీనం చేసిందన్నారు. తద్వారా ఏర్పడిన ఏ సమస్య కూడా పరిష్కారానికి నోచుకోకపోగా నూతన సమస్యలు ఉత్పన్నమై మున్సిపల్ విద్యావ్యవస్థను చిన్న బిన్నం చేసేలా చర్యలు ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి మున్సిపల్ ఉపాధ్యాయులకు సంబంధించిన సర్వీసులు వెంటనే ఆమోదించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘురామ్‌రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు డి.ప్రభాకర్, గౌరవ సలహాదారు వెంకటేశులు, పూర్వ ప్రధాన కార్యదర్శి హనుమప్ప, ఉపాధ్యక్షులు బొమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్



దీక్షలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రావాల్సిన ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించడంతోపాటు దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 2వరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలన్నారు. సిఎం జగన్ అనుసరిస్తున్న విధానం సరికాదన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల లేకపోతే ప్రభుత్వాన్ని నడపలేరనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. చర్చలు జరిపి సాధ్యమైనంత తొందరగా ఆర్థిక బకాయిలు చెల్లించాలన్నారు. అలాకాదని వ్యతిరేకత మూతకట్టుకుంటామంటే అధికారానికి దూరం కావాల్సి ఉంటుందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లతో పెట్టుకుని ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన చరిత్ర లేదన్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వాలు దిగిరావాలంటే ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం 'ఓట్ ఫర్ ఓపిఎస్' అనే పోస్టర్లను ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ సొమ్ములను ఉద్యోగులకు తెలియకుండానే ప్రభుత్వం తమ అవసరాలకు మళ్లించుకోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. 12వ పిఆర్సీని అమలు చేయాల్సి ఉండగా, కేవలం కమిటీని నియమించి చేతులు దులుపుకుందని విమర్శించారు. 12వ పిఆర్‌సి అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంత వరకూ 30శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రామప్ప, జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శులు హనుమంతురెడ్డి, అర్జున్, రవికుమార్, రఘురామయ్య, సంజీవ్ కుమార్, శేఖర్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



విజయం సాధించిన బుక్కరాయసముద్రం జట్టు

'ఆడుదాం ఆంధ్ర'లో

బుక్కరాయసముద్రం జట్టు విజయభేరి

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

ఆడుదాం ఆంధ్ర పోటీల్లో భాగంగా బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం మహిళా జట్టు అప్రహత విజయాలతో విజయభేరి మోగించి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి పోటీల్లో శింగనమల నియోజకవర్గం, రాయదుర్గం నియోజకవర్గం జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఇందులో భాగంగా గురువారం అనంతపురం సమీపంలో ఉన్న అనంత క్రీడా మైదానంలో ఈ రెండు జట్ల మధ్య ఫైనల్ పోటీ జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన శింగనమల నియోజకవర్గ మహిళల క్రికెట్ జట్టు నిర్ణీత10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేపట్టిన రాయదుర్గం నియోజకవర్గ మహిళల క్రికెట్ జట్టు 3 వికెట్లను నష్టానికి కేవలం 71 పరుగులు మాత్రమే సాధించి 36 పరుగుల తేడాతో శింగనమల నియోజకవర్గం జట్టు విజయం సాధించింది. విజేత జట్టు ఫిబ్రవరి 6 నుంచి 10వ తేదీ వరకూ విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఒ నరసింహారెడ్డి, పీడీలు గోపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంపైర్లు రాగేష్, ముస్తఫా, లక్ష్మీనారాయణ, బాస్కెట్‌బాల్ కోచ్ వంశీ, తదితరులు పాల్గొన్నారు.

కర్పూరీ ఠాకూర్‌కి భారతరత్న అభినందనీయం

ఫిబ్రవరి 4న ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

స్వాతంత్ర సమరయోధులు, నాయీబ్రాహ్మణ ఆణిముత్యం, బీహార్ రాష్ట్రానికి విశేష సేవలు అందించిన జన నాయక్ కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న పురస్కారం లభించడం నాయీబ్రాహ్మణులు, బడుగు బలహీనవర్గాలు గర్వించదగ్గ విషయమని నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా శాఖ నాయకులు అన్నారు. గురువారం అనంతపురం జిసేస్ నగర్‌లో ఉన్న జయమానెమ్మ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయీబ్రాహ్మణ జిల్లా ఉద్యోగుల సంఘం వెంకటరంగయ్య, గౌరవాధ్యక్షులు సుబ్రమణ్యం, జిల్లా బి.సి. ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పిడిగు శ్రీనివాసులు, గౌరవ సలహాదారు శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి విజయనగరం నాగరాజు మాట్లాడుతూ కర్పూరి ఠాకూర్ 100వ జయంతి ఉత్సవాల ప్రారంభానికి ఒకరోజు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారతరత్న ఇస్తున్నట్టు ప్రకటన చేయడం హర్షణీయమన్నారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని కర్పూరి ఠాకూర్ సేవలను స్మరించుకుంటూ ఫిబ్రవరి 4న ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు.

పింఛను కోసం వృద్ధుల పడిగాపులు

ప్రజాశక్తి-బొమ్మనహాల్



పింఛను కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు


పింఛనుదారులు గురువారం బొమ్మనహాల్ గ్రామ సచివాలయం వద్ద పడిగాపులు కాశారు. ప్రతినెల తరహాలో వాలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి పింఛను ఇస్తారని ఆశించిన లబ్ధిదారులు మధ్యాహ్నం ఒంటి గంట వరకూ చూశారు. ఆ తర్వాత వృద్ధులు నేరుగా సచివాలయం వద్దకు వెళ్లి అక్కడే కూర్చుని అధికారుల కోసం ఎదురుచూశారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో 50 శాతం మందికి మధ్యాహ్నం 2 గంటలైనా అందలేదని అందుకు అధికారులు, వాలంటీర్లు, సిబ్బంది అందుబాటులో లేక పోవడమే కారణమని తెలుస్తోంది. పింఛన్ల విషయమై పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా ఒక్క వాలంటీర్‌కు తప్ప అందరికీ డబ్బులు ఇచ్చామని, సాయంకాలం లోపు అందరికీ డబ్బులు అందజేస్తామ ని వారు దాటవేశారు. ఇదిలా ఉండగా 'ఆసరా' పథకం జాబితాలో కొందరి పేర్లు లేవని, విషయం తెలుసుకునేందుకు కార్యాలయానికి వస్తే అధికారులు అందుబాటులో ఉండడం లేదని పలువురు పేర్కొంటున్నారు.

ముస్లిములకు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు ఇవ్వాల్సిందే


మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ముస్లిం మైనార్టీల జనాభా ఆధారంగా జిల్లాలో ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ డిమాండ్ చేశారు. ముస్లిం మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ఐఎంఎం వ్యవస్థాపక అధ్యక్షులు మహబూబ్ బాషా అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రెండు రోజుల రిలే దీక్షలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కు మేరకు రాజ్యాధికారంలో అన్ని వర్గాలకు భాగస్వామ్యం కల్పించాలన్నారు. పార్లమెంట్, అసెంబ్లీలో తమ గొంతుకగా నిలబడి పోరాడేందుకు మనం ఎన్నుకునే అభ్యర్థులు ఎంతో కీలకం అన్నారు. కావున ముస్లింలు అడుగుతున్న న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిప్పు సుల్తాన్ ఆర్గనైజేషన్ నాయకులు జాకీర్, అమ్మ అసోసియేషన్ షేక్షావలి, ముక్తియార్, షఫీ, జైబున్నీ, జహంగీర్, ఆర్‌పిఎఫ్ అధ్యక్షులు శ్రీరాములు, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు మధు, ఎంహెచ్‌సి అధ్యక్షులు మన్నెపాకుల మాధవ్, బలిజ సంఘం నాయకులు పావరాల శేఖర్, డాక్టర్ రజాక్, డాక్టర్ కుళ్లాయప్ప, ఎస్.ఇమామల్, రియాజ్‌పాల్గొన్నారు.



దీక్షలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గేయానంద్



సభలో మాట్లాడుతున్న యువ నాయకుడు మధుకర్‌చౌదరి

'చంద్రన్న'తోనే రాష్ట్ర పురోభివృద్ధి

యువ నాయకుడు మధుకర్‌చౌదరి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

చంద్రబాబుతోనే రాష్ట్ర పురోభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి కుమారుడు వైకుంఠం మధుకర్ చౌదరి అన్నారు. గురువారం టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చంద్రన్న కార్మిక చైతన్య బస్సుయాత్ర ముగింపు బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నివర్గాలను వైసిపి ప్రభుత్వం మోసగించిందన్నారు. రాష్ట్రంలో అరాచకం తాండవిస్తోందని, ప్రజలపై అన్ని రకాల పన్నులతో ప్రజల నడ్డి విరుస్తున్నారని, నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో సామాన్య ప్రజలు బతకడం భారంగా మారిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని అఖండ మెజారిటీతో గెలిపించి నారా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నగర టిఎన్‌టియుసి అధ్యక్షుడు పోతుల లక్ష్మీ నరసింహులు, తలారి ఆదినారాయణ, సరిపూటీ రమణ, గుర్రం నాగభూషణ, కుంచపు వెంకటేష్, దేవళ్ల మురళి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

విరాళాల సేకరణ

గార్లదిన్నె : నిరుపేదల తరుపున పోరాటం చేసే సిపిఎంకు విరివిగా విరాళాలు అందజేసి ఆదరించాలని సిపిఎం నాయకులు కోరారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలో సిపిఎం నాయకులు విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చెన్నారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గార్లదిన్నెలో విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

ఆత్మకూరు : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం విరివిగా విరాళాలు సేకరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శివశంకర్, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి రామయ్య, మధ్యాహ్న భోజనం సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జయమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణం, విద్యుత్ శాఖలపై సమీక్ష

ప్రజాశక్తి-రాయదుర్గం

మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప గురువారం తన ఛాంబర్‌లో గృహ నిర్మాణం, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త, ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి హాజరయ్యారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో హౌసింగ్ లోన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సక్రమంగా బిల్లులు అందేలా చూడాలని, ఇల్లు కట్టుకోవడానికి సిద్ధంగా ఉన్న వారికి త్వరగా హౌసింగ్ లోన్ మంజూరు చేయాలని, ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని హౌసింగ్ డిఇ శైలజను కోరారు. పట్టణంలో విద్యుత్ స్తంభాలు, తీగలకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించాలని ట్రాన్స్‌కో ఎఇ బాలచంద్రను కోరారు. తాగునీటి పథకం నిర్వహణకు విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలిబాషా, హౌసింగ్ ఎఇ జయచంద్ర, కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, మంజునాథ, చెన్నవీరస్వామి, లావణ్య, ప్రతాప్, శ్రీలక్ష్మి, శారద, సంజీవప్ప, షబ్బీర్, గోవిందరాజులు, దేవరాజు, కోఆప్షన్ సభ్యులు నజీర్, శ్రీనివాసులు, వైసిపి పట్టణ కన్వీనర్ శివప్ప, నాయకులు శివ, దివాకర్, మహేష్, శ్రీరామరెడ్డి, బషీర్, రామాంజనేయులు, ఇస్మాయిల్, నిజాముద్దీన్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



సమీక్షలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ శిల్ప, ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు

ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలోని గారబావి కొట్టాలలో ఫైలేరియా (బోధకాలు) నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆదేశాల మేరకు నార్పల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో రాత్రిపూట రక్తపూతల సేకరించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జిల్లా సహాయ మలేరియా అధికారి కె.సత్యానారాయణ మాట్లాడుతూ క్యూలెక్సు అనే దోమ కాటు వల్ల ఫైలేరియా వస్తుందన్నారు. దోమకుట్టిన 8 నుంచి 16 నెలల కాలం తరువాత జబ్బు బయట పడుతుందన్నారు. మైక్రో ఫైలేరియాలు రాత్రి 9 నుంచి 12 గంటల మధ్యలో ఫెరిఫరల్ బ్లడ్‌లోకి వస్తుందన్నారు. ఇందులో భాగంగా రాత్రి సమయంలో ఆరు బృందాలుగా ఏర్పడి 20ఏళ్లు దాటిన 300 మందికి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మలేరియా ఉప విభాగం అధికారి కె.మద్దయ్య, సూపర్‌వైజర్లు నూర్‌బాషా, కె.అక్కులప్ప, ప్రమీలమ్మ, శ్రీధర్‌మూర్తి, నార్పల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పబ్లిక్ హెల్త్ నర్సు సరోజమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



రక్త నమూనాలను సేకరిస్తున్న వైద్యసిబ్బంది

బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్



కేంద్రం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ బడ్జెట్ మొత్తం అబద్దాలతో కూడి, విద్యారంగానికి తీరని అన్యాయం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వాస్తవాలకు బహుదూరంగా మాట్లాడటం బాధాకరమన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యారంగంలో 28 శాతం విద్యార్థినుల ఎన్‌రోల్‌మెంట్ పెరిగిందనడం, సైన్స్, టెక్నాలజీ ఇంజనీరింగ్, మెడికల్ విభాగాల్లో విద్యార్థినుల చేరిక 43 శాతంగా ఉందని, ప్రపంచంలోనే ఇది అత్యుత్తమమైందనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బిజెపి అధికారం చేపట్టాక విద్యార్థినులు చదువులకు దూరమయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, కేంద్రీయ పాఠశాలలు, నవోదయల్లో కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. స్కిల్ ఇండియా ఏర్పాటు చేసి ఒకటి పాయింట్ ఎనిమిది కోట్ల మంది యువతను స్కిల్డ్ యువతగా తీర్చిదిద్దామనని తెలిపారు. ఎన్ని లక్షల యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే నూతన ఐటిఐలు, ఐఐటీలు, మెడికల్ కళాశాలలు, ఐఐఎంలు ఏర్పాటు చేసినట్లు గొప్పలు చెప్పారుగానీ, ఆయా కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత విద్యార్థులను తీవ్రంగా వేధిస్తోందన్నారు. ప్రభుత్వమే 390కిపైగా ప్రయివేటు యూనివర్సిటీలకు అనుమతులిచ్చి ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేసిందన్నారు. ఏకలవ్య పాఠశాలలు, సైనిక స్కూల్స్ తదితర ఏర్పాటు చేసినట్లు చెప్పినా దేశంలో నూతన విద్యాసంస్థలు ఎక్కడా ప్రారంభం కాలేదన్నారు. నూతన విద్యావిధానానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. నూతన విద్యావిధానం పేరుతో విద్యారంగానికి ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. దేశంలో విద్యాప్రమాణాలు పెరగాలంటే బడ్జెట్ కేటాయింపులు పెరగాలని డిమాండ్ చేశారు.

కేంద్ర బడ్జెట్ నిరాశజనకం : ఆప్

రాయదుర్గం : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో సామాన్య ప్రజలకు మేలు చేసే అంశాలు ఏవీ లేవని నియోజకవర్గ ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ బి.వెంకటరమణ పేర్కొన్నారు. ఆదాయపు పన్ను రూ. 5 లక్షల నుంచి రూ. 7 లక్షలకు పెంచడం తప్ప చెప్పుకో దగిన ప్రయోజనం లేదన్నారు. పప్పు దినుసులు, బియ్యం, వంట నూనెలు, రవాణా ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించే ప్రయత్నం చేయలేదన్నారు. జిఎస్‌టి పెరిగినా అందులో స్లాబ్‌లు గానీ, స్లాబ్ రేట్లను గానీ తగ్గించలేదన్నారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లో కూడా మార్పు చేయలేదన్నారు. అంతర్జాతీయంగా పెట్రో ధరలు తగ్గినా దేశంలో అధికంగా ఉన్నాయన్నారు.

12వ పిఆర్‌సిని అమలు చేయాలి

ఎపి జుడీషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్‌సిని వెంటనే అమలు చేసి ఉద్యోగులకు తక్షణమే మధ్యంతర భృతిని విడుదల చేయాలని ఎపి జుడీషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బీసీ అశోక్‌రెడ్డి, ఎపి మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల కోదండరామిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఉరవకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగులకు సిఎం జగన్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. అంతేగాకుండా ఉద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ, ఇబ్బందులకు గురి చేయడమే ధ్యేయం అన్న విధానంలో వ్యవహరించడం సమంజసం కాదన్నారు. 12వ పిఆర్‌సి కమిషన్ వేసి నాలుగు నెలలైనా ఇప్పటి వరకూ పురోగతి చూపించడం లేదన్నారు. ముఖ్యంగా నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కనీసం బుధవారం జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో అయినా మధ్యంతర భృతి ప్రకటిస్తారని ఆశించిన ఉద్యోగులకు నిరాశే మిగిలిందన్నారు. ఈసమయంలో 12వ పిఆర్‌సిని అమలు చేయడంతోపాటు ఉద్యోగులందరికీ మధ్యంతర భృతి 26 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి జుడీషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మహేష్, సభ్యులు గోపీకృష్ణ, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎపి జుడీషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి

మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ



ఉరవకొండ : డీఎస్సీ పోస్టుల సంఖ్య పెంచి మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధార్థ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డీఎస్సీ ప్రతిపాదనని మంత్రి మండలి ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కేవలం 6100 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. ఇప్పటికే మెగా డీఎస్సీ కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక రూపాల్లో ఆందోళనలు చేయడంతోపాటు చలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చామని గుర్తు చేశారు. కావున డీఎస్సీ అభ్యర్థుల ఆవేదనను దృష్టిలో ఉంచుకోవడంతోపాటు నోటిఫికేషన్ నాటికి జూన్ వరకూ రిటైర్డ్ అవుతున్న ఉపాధ్యాయుల సంఖ్యను చేర్చి పోస్టులు సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు.

3న 'జయహో బీసీ'

ఆత్మకూరు : మండల కేంద్రంలో ఈనెల 3న నిర్వహించనున్న జయహో బిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపితోనే బిసి అభివృద్ధి సాధ్యమన్నారు. టిడిపి ఆవిర్భావం తర్వాతే బిసిలకు రాజ్యాధికారం వచ్చిందన్నారు. కావున బిసిలందరూ ఏకమై వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి తీసుకురావాలన్నారు. అలాగే మండల కేంద్రంలో నిర్వహించనున్న బయహో బిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కందుల ఓబులు, రాజా, రమేష్, వెంకట్ నారాయణ, గాలి నరసింహులు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

శింగనమల : రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబును సిఎంను చేసుకునేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు పిలుపునిచ్చారు. 'మన టిడిపి యాప్'లో నియోజకవర్గం టాప్‌గా నిలిచినందుకు గురువారం మండలంలోని వెస్ట్ నరసాపురం గ్రామంలో టిడిపి రాష్ట్ర కార్యాలయం నుంచి పంపిన సైకిల్ బహుమతిని హర్షవర్ధన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి యాప్ ద్వారా ఎప్పటికప్పటికీ యాప్‌లో పంపించే సమాచారాన్ని ప్రజలకు చేరువ చేసి మొదటిస్థానంలో నిలపడం సంతోషకరమన్నారు. ఇందులో భాగంగానే పార్టీ అధిష్టానం గుర్తించి ప్రోత్సాహ బహుమతులు అందజేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతిని దండు శ్రీనివాసులు, టిడిపి నాయకులు దాసరి గంగాధర్, కుళ్లాయప్ప, ఆదినారాయణ, బండి పరుశురాం, బండి పరుశురాం, బెస్త నారాయణస్వామి, రంగస్వామి, దండు సతీష్‌రాయల్, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి : ఎమ్మెల్యే అనంత

అనంతపురం : వైసిపి నాలుగురేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి మరోసారి ఎమ్మెల్యే తనకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కోరారు. నగరంలో చేపట్టిన 'ఇంటింటికీ వైసీపీ' ఐదో రోజు గురువారం కూడా కొనసాగింది. ఇందులో భాగంగా 9, 10, 11వ డివిజన్ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం 1వ తేదీ కావడంతో పలువురికి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని ప్రజలు గమనించాలన్నారు. ఈ మేయర్ వసీం, నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును సిఎంను చేసుకుందాం

ప్రజాశక్తి-నార్పల

సైకో జగన్ అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే మనమందరం కష్టపడి పనిచేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఆసన్నమైందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసానాయుడు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు ఇంటిగ్రేటెడ్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలం మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రావడానికి క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. సైకో జగన్ వల్ల రాష్ట్రం భవిష్యత్ అంధకారమైందన్నారు. రాష్ట్రానికి భవిష్యత్తు ఉండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముఖ్యంగా టిడిపి అమలు చేసే మహాశక్తి, సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎర్రినాగప్ప, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు లక్ష్మీనారాయణ, తలారి కుళ్లాయప్ప, యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూత్ ఇన్‌ఛార్జిలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు : ఎంవిఐ

గుంతకల్లు : ఆటో డ్రైవర్లు ప్రయాణ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అప్రమత్తంగా ఉండాలని మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ నీలం వెంకట రాజబాబు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. ముఖ్యంగా మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదన్నారు. ఆటోలకు సకాలంలో ఎఫ్‌సి, పర్మిట్ తీసుకోవాలన్నారు. బీమా కచ్చితంగా ఉండాలన్నారు. ఒకవేళ బీమా లేకుంటే ఎక్కడైనా పొరపాటుగా ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ వర్తించదన్నారు. అలాగే ఆటో డ్రైవర్లు స్కూల్ పిల్లలను పరిమితికి మించి తీసుకుని వెళ్లరాదన్నారు.

సమిష్టిగా పనిచేద్దాం : జనసేన


అనంతపురం : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన, టిడిపి నాయకులందరం సమష్టిగా పని చేసి సమర శంఖాన్ని పూరిద్దామని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని పలు డివిజన్ల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు జనసేన - టిడిపి ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పొదిలి బాబురావు, అంకె ఈశ్వరయ్య, కిరణ్‌కుమార్, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, మేదర వెంకటేష్, హుస్సేన్, ఎవి.చలపతి, రహీంబాషా, ఆకుల అశోక్, తిమ్మప్ప, రాము, నాగరాజు, చంద్ర, బోయ చంద్రశేఖర్, వీరమహిళలు లలిత, అరుణ, అంజలి, వర్షిత, సాదిక్, సెక్స, హరి, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి హయాంలో అన్నివర్గాలకూ న్యాయం

ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

ప్రజాశక్తి-పామిడి

రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక అన్నివర్గాలకూ న్యాయం జరిగిదని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం పామిడి మండలం కండ్లపల్లి గ్రామంలో నిర్మించి వైఎస్ఆర్ విలేజ్ హెల్త్‌క్లినిక్, రైతుభరోసా కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు జగన్ ప్రభుత్వం ఎంతో మేలు చేసిందన్నారు. నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి పనులే ఇందుకు నిదర్శనమన్నారు. గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, సచివాలయాలు నిర్మించడం ద్వారా గ్రామాలకే పాలన తీసుకొచ్చారన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో అందరం కష్టపడి జగన్‌ను మరోసారి సిఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి లీలా వసుంధర, ఇఒఆర్‌డి శశికళ, గుత్తి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ చెన్నకేశవరెడ్డి, నాయకులు రామకృష్ణారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, హనుమంతురెడ్డి, పెన్నోబులేసు, పామిడి సూరి, మహేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణస్వామి, నరసింహా, మీసాల రామచంద్ర, రెక్కల చంద్రశేఖర్‌రెడ్డి, గౌస్, నాగేష్‌యాదవ్, ఎంపిటిసిలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

బడిబస్సు కోసం విద్యార్థి సంఘాల రాస్తారోకో

రాయదుర్గం : విద్యార్థుల కోసం పాఠశాలల వేళలకు అనుగుణంగా బడిబస్సులు ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం సాయంత్రం ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాణిసత్రం ప్రయివేటు బస్టాండ్ వద్ద రాస్తారోకో చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బంగి శివ, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు బడిబస్సు ఏర్పాటు చేయలేని దౌర్భాగ్యమైన పరిస్థితి రాయదుర్గంలో ఏర్పడిందన్నారు. గతంలో 8 బస్సులు ఉండేవి ఇప్పుడు 5 బస్సులకే కుదించ డంతో పల్లె విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. 7 గ్రామాలకు గానూ ఒకే బస్సు ఉందని, అందులో 150 నుంచి 200 మంది విద్యార్థులు ప్రయాణించే పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున పాఠశాలల వేళలకు అనుగుణంగా బడిబస్సులు నడపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జోసెఫ్, మోహన్, ఎఐఎస్ఎఫ్ నాయకులు అభి, మాన్తేష్, యోగేంద్ర, నవనీత్, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు, నాయకులు

గుణాత్మక విద్యను అందించాలి : ఎంపిపి

ఉరవకొండ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారంతోపాటు గుణాత్మకమైన విద్యను అందించాలని విడపనకల్ ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని గడేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపిపితోపాటు సర్పంచి సుశీల ఉమాశంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వంట గదిని పరిశీలించి, భోజన సిబ్బందితో భోజన వివరాలను అడిగి తెలుసుకోవడంతోపాటు రుచికరంగా, మెనూ ప్రకారం నాణ్యతతో భోజనం అందించాలని సూచించారు. అనంతరం భోజనం తిని రుచి, నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతోపాటు విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను బోధించాలన్నారు. ముఖ్యంగా రానున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కరణం భీమిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సోమయ్య, ఉమాశంకర్, ప్రధానోపాధ్యాయరాలు ప్రసాద్, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులు సుంకన్న, నూర పాల్గొన్నారు.

సిఐటియులో టైల్స్, గ్రానైట్ కటింగ్ కార్మికుల చేరిక



ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, సిఐటియు నాయకులు

అనంతపురం కలెక్టరేట్ : నగరంలోని గ్రానైట్స్ కటింగ్ రంగంలో పని చేస్తున్న కార్మికులు సుమారు వెయ్యి మంది గురువారం సిఐటియులో చేరారు. ఇందులో భాగంగా కృష్ణ కళామందిరం నుంచి రఘువీరా, సప్తగిరి సర్కిల్ శ్రీకంఠం సర్కిల్ మీదుగా కృష్ణ కళామందిరం వరకూ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, నగర కార్యదర్శులు ముత్తుజా, వెంకటనారాయణ, జిల్లా కోశాధికారి గోపాల్ మాట్లాడుతూ గ్రానైట్, టైల్స్ రంగంలో పని చేస్తున్న కార్మికులు వెయ్యిమంది సిఐటియులో చేరడం హర్షణీయమన్నారు. కార్మికులందరికీ ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సంక్షేమ పథకాలు అందేలా భవిష్యత్ పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు ఎన్టీఆర్ శీనా, ఆటో యూనియన్ నాయకులు ఆజాంబాషా, ఆదినారాయణ, గ్రానైట్, టైల్స్ కార్మికుల యూనియన్ నాయకులు ఎర్రిస్వామిరెడ్డి, ఈరయ్య, నాగిరెడ్డి, రామాంజినేయులు, కాశీం పాల్గొన్నారు.

కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా హరిబాబు

అనంతపురం కార్పొరేషన్ : అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా హరిబాబును నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. కదిరి మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న హరిబాబును సామూహిక బదిలీల్లో భాగంగా అనంతపురానికి బదిలీ చేశారు.

మార్చి 9న జాతీయ లోక్ అదాలత్

రాయదుర్గం : మార్చి 9వ తేదీ పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి ఎం.రమ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై చర్చించేందుకు ఈ నెల 3వ తేదీ కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవ అధికార సంస్థ కమిటీ సమావేశం నిర్వహిస్తామని, మున్సిపల్ కమిషనర్, బిఎస్ ఎన్ఎల్ అధికారి, రాయదుర్గం, కణేకల్లులోని అన్ని బ్యాంకుల అధికారులు హాజరుకావాలని తెలిపారు.

ఘనంగా మాచిదేవుని జయంతి ఉత్సవం

రాయదుర్గం : పట్టణంలోని మల్లాపూర్ లేఔట్‌లో గురువారం రాయదుర్గం రజక అభివృద్ధి సంఘం ఆధ్వర్యం లో వీర గణాచారి మడివాల మాచిదేవుని జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఆర్ఆర్ఎఎస్ అధ్యక్షుడు వీరేష్ మాట్లాడుతూ నిరక్షరాస్యత, అనైక్యత వల్ల రజకులు వెనుకబడిపోతున్నారన్నారు. కావున గ్రామ, మండల, పట్టణ స్థాయిలో రజకులంతా సమన్వయం చేసుకొని ఐక్యంగా హక్కుల కోసం పోరాడాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు వీరేష్, తిప్పేస్వామి, శివశంకర్, వన్నూరుస్వామి, చిన్న బీమా, రమేష్, నాగరాజు, నాగేష్, పంపా, సిద్దేశ్ పాల్గొన్నారు.

అధికారులు లేని సమావేశాలెందుకు.?

కుందుర్పి : అధికారులు రాని సర్వసభ్య సమావేశాలు నిర్వహించడమెందుకు.. అధికారులు గైర్హాజరైతే గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు ఎవరితో చెప్పుకోవాలని ఎంపిపి కమలా నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిపి కమలనాగరాజు అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశాలకు అధికారులు హాజరుకాకపోతే ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను ఎవరికి చెప్పాలని ఎంపిటిసి ఈరన్న, సర్పంచులు మండిపడ్డారు. తర్వాత సమావేశాలకైనా 18 శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరయ్యేలా ఆదేశాలు జారీ చేయాలని జడ్పిటిసి రాధాస్వామి అధికారులను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు భీమ్‌రెడ్డి, శ్రీలక్ష్మిఅజయ్‌బాబు, ఎంఇఒ తిప్పేస్వామి, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ చేయాలి : వైసిపి

అనంతపురం : ఒక్కో రైతుకు రూ.లక్ష చొప్పున రైతులకు రుణమాఫీ చేయాలని వైసిపి రైతుసంఘం నాయకులు కోరారు. గురువారం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నివర్గాలకు సాయం చేస్తున్నారన్నారు. అయితే రైతులకు మరింత సాయం చేయాలని కోరారు. అలాగే 21ఏళ్లు దాటిన యువతకు రూ.15వేలు ఇవ్వాలని, త్వరగా పోలవరం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్‌వి.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు, నాయకులు ప్రకాశ్‌రెడ్డి, తిమ్మారెడ్డి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

యాడికి సిఐగా రోషన్



పెద్దవడుగూరు : యాడికి సర్కిల్ సీఐగా రోషన్ గురువారం బాధ్య తలు స్వీకరించారు. కడప నుంచి బదిలీపై వచ్చిన రోషన్ పెద్దవడుగూరు, పెద్దప ప్పూరు మండలాలకు సీఐగా వ్యవహరించనున్నారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న శంకరరెడ్డి పులివెందులకు బదిలీ చేశారు. అనంతరం రెండు మండలాల పరిధిలోని గ్రామాల వివరాలు, సిబ్బంది, ఫ్యాక్షన్ గ్రామాలపై ఆరాతీశారు.

ఇంటింటికీ కొళాయిలు

పెద్దవడుగూరు : మండలంలోని 25 పంచాయతీల్లో మొదటి విడతగా 20 గ్రామాలకు జల్‌జీవన్ పథకం కింద నీటి కొళాయిలను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరు సూర్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా పెద్దవడుగూరులో 240 మంది కొళాయిల కోసం దరఖాస్తు చేసుకోగా 143మందికి కనెక్షన్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి కనెక్షన్లు ఇస్తున్నామని, అవి పూర్తయ్యాక జెసి నాగిరెడ్డి తాగునీటి పథకం ద్వారా నీరు అందించనున్నట్లు తెలిపారు. రెండోవిడతగా మిగిలిన 19 గ్రామాలకు కులాయి కనెక్షన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.

నేడు నూతన భవనాలు ప్రారంభం

గుత్తి : మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మించిన నూతన భవనాలను ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి శుక్రవారం ప్రారంభించనున్నట్లు వైసిపి మండల, పట్టణ కన్వీనర్లు జి.గోవర్ధన్‌రెడ్డి, డి.హుస్సేన్ పీరా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పి.ఎర్రగుడి, పెద్దొడ్డి, తురకపల్లి గ్రామాల్లో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, పాలకేంద్రాలు, మినరల్ వాటర్ ప్లాంట్లకు సంబంధించి నూతన భవనాలను ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ సచివాలయాల కన్వీనర్లు వై.సుభాష్‌రెడ్డి, ఎం.రంగస్వామి, బూత్ కమిటీ కన్వీనర్ విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయ గోపురం నిర్మాణానికి విరాళం

గుత్తి : మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో వెలిసిన లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ గోపురం నిర్మాణానికి వైసిపి జిల్లా నాయకులు కప్పలబండ మధుసూదన్‌రెడ్డి గురువారం విరాళం అందజేశారు. గ్రామంలోని పురాతన ఆలయానికి నూతనంగా గోపురాన్ని నిర్మించేందుకు గ్రామ ప్రజలు పూనుకున్నారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు కౌన్సిలర్ కప్పలబండ సుచరితారెడ్డి భర్త, వైసిపి జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి రూ.10 వేలు నగదును సర్పంచి అప్పా వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సివి.రంగారెడ్డి, బోయగడ్డ రాము పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి

ఊరు దేవరకు ఎమ్మెల్సీకి ఆహ్వానం

ఉరవకొండ : విడపనకల్ మండలం పాల్తూరులో ఈనెల 7న జరగనున్న దేవమ్మ దేవత ఊరు దేవరకు హాజరు కావాలని ఎమ్మెల్సీ శివరామిరెడ్డిని స్వగృహంలో కలిసి గ్రామస్తులు గురువారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా దేవరకు అనుకూలంగా ఉండేందుకు ఉరవకొం-బళ్లారి మధ్య బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు తెలుపగా బల్లంగుండం నుంచి తాగునీరు పంపింగ్ చేసే మోటార్లను రిపేరు చేసి నీటిని సరఫరా చేసేందుకు నిధులు మంజూరు చేయాలని ఎంపి తలారి రంగయ్యను ఫోన్‌లో కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. దీంతో ఎంపితోపాటు ఎమ్మెల్సీకి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్తూరు వాసులు మహాలింగ, రామకృష్ణ, పి.సుంకన్న, వి.శ్రీనివాసులు, ఓబులేసు, జి.రాముడు, షబ్బీర్, బి.టి.శీనా, టి.మారయ్య, గోవిందు, రాజన్న స్వామి, పి.మల్లప్ప, జె.వన్నూరుస్వామి, కుబేర్‌గౌడ్, దివాకర్‌గౌడ్, డీజిల్ నాగరాజు, బసవరాజు, చిన్న సుంకన్న, ఉరవకొండ మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ రమణయాదవ్, మాలాపురం కేశన్న, తదితరులు పాల్గొన్నారు.